# గవర్నరు ప్రసంగము మరియు కృతజ్ఞతా ప్రతిపాదన (రూల్ 17-26)

1. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నరు ప్రసంగించ వచ్చును. అందునిమిత్తం సభ్యులు హాజరును కోరవచ్చును.

2. ప్రతి సాధారణ ఎన్నికల తరువాత జరిగే శాసనసభ తొలి సమావేశపు ప్రారంభంలోను, ప్రతి సంవత్సరమునందు జరిగే మొదటి సమావేశపు ప్రారంభంలోను ఉభయసభలను ఉద్దేశించి గవర్నరు ప్రసంగించవలెను. సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి గల కారణములను ఉభయసభలకు తెలియపరచవలెను.

3. గవర్నరు శాసనసభ ప్రధాన ప్రాంగణమునకు చేరగానే సభాపతి, శాసనపరిషత్ చైర్మన్, శాసనమండలి కార్యదర్శి కలిసి ఆయనను ఆహ్వానించెదరు.

4. గవర్నరు ప్రసంగము రాజ్యాంగం క్రింద అత్యంత గంభీరమైన, లాంఛనప్రాయమైన ప్రక్రియ. ఆ సందర్భానికి తగినట్టుగా అత్యంత హుందాతనాన్ని, మర్యాదను పాటించాలి. సందర్భోచిత హుందాతనానికి భంగం కలుగచేసే సభ్యుల చర్య లేదా అంతరాయం సభ ద్వారా శిక్షింపబడతాయి.

5. శాసనసభ మందిరంలోకి గవర్నరు ప్రవేశాన్ని శాసనసభ అధికారి ప్రకటిస్తారు. సభ్యులు తమ తమ స్థానాలలో లేచి నిలుచుండాలి. వేదికపై గవర్నరు తన ఆసనాన్ని స్వీకరించేవరకు వారు నిలుచుని వుండాలి.

6. గవర్నరు ప్రసంగిస్తున్న సమయంలో ఏ సభ్యుడు కూడా సభామందిరాన్ని వదిలి వెళ్ళకూడదు.

7. ప్రమాణము లేదా ప్రతిజ్ఞా స్వీకారము చేయని సభ్యులను రిటర్నింగ్ అధికారి వారికి జారీ చేసిన ఎన్నిక ధృవ పత్రాన్ని చూపిన మీదట లేదా మరొక సభ్యుని ద్వారా పరిచయం చేయబడినప్పుడు గవర్నరు ప్రసంగం సందర్భంగా సభామందిరంలోకి అనుమతిస్తారు.

8. గవర్నరు తన ప్రసంగాన్ని ముగించిన తరువాత ప్రొసెషన్ సభా మందిరాన్ని వీడివెళ్ళేవరకు సభ్యులు లేచి నిలబడాలి. తొలి సమావేశమప్పుడు గవర్నరు ప్రసంగపు ప్రతిని సభాసమక్షంలో వుంచుతారు.

9. ఒక సభ్యుని ద్వారా ప్రతిపాదించబడి మరొక సభ్యునిద్వారా బలపరచబడిన కృతజ్ఞతా ప్రతిపాదనపై గవర్నరు ప్రసంగంలో ప్రస్తావించిన విషయములను గురించి చర్చ జరుగును.

10. కృతజ్ఞతా ప్రతిపాదనను ప్రతిపాదించు సభ్యుడిని, దానిని బలపరచు సభ్యుడిని ఆచారం ప్రకారం ముఖ్యమంత్రి ఎంపిక చేస్తారు.

11. గవర్నరు ప్రసంగం పై చర్చాపరిధి చాలా చర్చించవచ్చు. ప్రసంగంలోని అంశాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. గవర్నరు బాధ్యుడు కాదు. అందువల్ల చర్చ సందర్భంగా సభ్యులు గవర్నరు పేరును ప్రస్తావించరాదు.

12. కృతజ్ఞతా ప్రతిపాదనకు సభ్యుడు సవరణలను ప్రతిపాదించవచ్చు.

13. ముఖ్యమంత్రి లేదా మరే ఇతర మంత్రి ఇచ్చే ప్రత్యుత్తరంతో కృతజ్ఞతా ప్రతిపాదనపై చర్చ ముగుస్తుంది. ఇతర ప్రతిపాదనల మాదిరిగా కాకుండా, కృతజ్ఞతా ప్రతిపాదన చివరిలో ప్రతిపాదకునిగాని బలపరిచిన సభ్యునికి గాని ప్రత్యుత్తరం ఇచ్చే హక్కు వుండదు.

14. కృతజ్ఞతా ప్రతిపాదనకు ఏమైనా సవరణలు వున్నట్లయితే వాటిని ముఖ్యమంత్రి ప్రత్యుత్తరం తరువాత సభలో ఓటింగుకు పెడతారు. ప్రతిపాదనను ఆమోదించిన పిమ్మట సభాపతి దానిని గవర్నరుకు తెలియపరుస్తారు. కృతజ్ఞతా ప్రతిపాదన అందినట్లుగా గవర్నరు ఒక సందేశం పంపుతారు. ఆ సందేశాన్ని సభలో చదివి వినిపిస్తారు.



22

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్య విధానం సంపుటి

## గవర్నరు ప్రసంగము మరియు కృతజ్ఞతా ప్రతిపాదన




ఆంధ్రప్రదేశ్ శాసన మండలి
సచివాలయం, వెలగపూడి, అమరావతి.